# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12


## ఏసీబీకి చిక్కిన పోలీస్

**రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ మామడ ఎస్ఐ రాజు**



లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఎస్ఐ రాజు

**నిర్మల్ జిల్లా మామడ** ఎస్ఐ రాజు స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా ఆదివారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మామడ మండలంలోని అనంతపేట్ గ్రామానికి చెందిన సల్కం సతీష్, సుదర్శన్‌లు అదే గ్రామానికి చెందిన సోప్పరి నరేశ్ ఈనెల 24న గొడవ పడ్డారు. నరేశ్ వీరిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వీరికి పోలీసుస్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్ఐ రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సతీష్ సోదరుడు తిరుమల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అధికారులు వలపన్నీ ఎస్ఐ రాజును పోలీసుస్టేషన్‌లో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకొని కేసు నమోదు చేశారు.

– మామడ, అక్టోబర్ 29



మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నర్సాపూర్(జీ) యువకులు

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

.. మధ్యపేజీలో

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి అల్లోల**

**నిర్మల్ నియోజకవర్గంలో** బీఆర్ఎస్ దూకుడు పెంచింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో పార్టీని బలోపేతం చేసేందుకు అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఇతర పార్టీల నేతలను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. దీంతో బీఆర్ఎస్‌లోకి చేరికలు జోరందుకున్నాయి. తాజాగా ఆదివారం నిర్మల్ పట్టణం, లక్ష్మణచాంద, నర్సాపూర్(జీ), సారంగాపూర్ మండలాల నుంచి వందలాది మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇందులో బీజేపీ, కాంగ్రెస్, వైఎస్ఆర్‌సీపీ, బీఎస్పీ నాయకులు ఉండగా.. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీలో టికెట్ల రచ్చ

- జిల్లా మైనార్టీ అధ్యక్షుడు, ఇతర నాయకుల రాజీనామా
- నేడు ఆదిలాబాద్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం
- బోథ్ నియోజకవర్గంలో ఆందోళనల పర్వం

మధ్యపేజీలో

**ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిరసనలు**



కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పత్రాలను చూపుతున్న ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కలీం, నాయకులు

**ఆదిలాబాద్ జిల్లాలో** కాంగ్రెస్ పార్టీ టికెట్ల పంచాయితీ ముదురుతోంది. హస్తం పార్టీ అధిష్టానం ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి కంది శ్రీనివాస్‌రెడ్డి, బోథ్ నుంచి వన్నెల అశోక్‌లను అభ్యర్థులుగా ప్రకటించగా.. వీరి అభ్యర్థిత్వంపై నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జెండా మోసిన వారిని కాదని ఇతరులకు ఎలా టికెట్లు ఇస్తారంటూ అధిష్టానాన్ని నిలదీస్తున్నారు. ఆదిలాబాద్ టికెట్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తకు కేటాయించారంటూ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ కలీంతోపాటు ఇతర మైనార్టీ నాయకులు పార్టీకి, పదవులకు రాజీనామా చేశారు. నేడు(సోమవారం) ఆదిలాబాద్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరగనుండగా.. తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని సీనియర్ నాయకులు తెలిపారు. టికెట్ ఆశించిన వారిలో ఒకరు పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు కార్యకర్తలు చెబుతున్నారు.

– ఆదిలాబాద్, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ)



ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ఆధార్ విధానంలో కొనుగోళ్లను పరిశీలిస్తున్న జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీనివాస్, సీసీఐ అధికారులు

## నేటి నుంచి పత్తి కొనుగోళ్లు

.. వివరాలు 2లో

**సీసీఐ ఆధ్వర్యంలో సేకరణ**

- ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా 11 కేంద్రాలు
- మద్దతు ధర క్వింటాలుకు రూ.7,020
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**ఆదిలాబాద్ జిల్లాలో** పత్తి కొనుగోళ్లు నేటి(సోమవారం) నుంచి ప్రారంభంకానున్నాయి. వానకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా రైతులు 4,12,436 ఎకరాల్లో పత్తి సాగు చేయగా 28.87 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తోందని అంచనా వేశారు. ఈ మేరకు అధికారులు అమ్మకాల్లో ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం ఈ యేడాది పత్తికి క్వింటాలుకు రూ.7,020 మద్దతు ధర నిర్ణయించగా.. జిల్లా వ్యాప్తంగా 11 సీసీఐ కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి పత్తిని సేకరించనున్నారు. అక్రమాలు చోటు చేసుకోకుండా.. ఆధార్ కార్డుతో కొనుగోలు చేయనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

– ఆదిలాబాద్, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ)



మహారాణాప్రతాప్ చిత్రపటం వద్ద సంఘం నాయకులతో కలిసి పూజలు చేస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

## రామన్నకు మద్దతు

- దసరా మిలన్ కార్యక్రమానికి హాజరు
- మహారాణా ప్రతాప్ చిత్రపటం వద్ద పూజలు
- రామన్నకు మద్దతుగా సభ్యుల తీర్మానం

IV